విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:46 | volume: 1, Issue:46 | శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఫెడరల్ రిజర్వ్ గవర్నర్‌ను తొలగించొద్దు



అమెరికా ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ లిసా కుక్‌ను తొలగించకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను తాత్కాలికంగా నిలువరిస్తూ ఫెడరల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర బ్యాంక్‌కు దీర్ఘకాలంగా వున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సవరించడానికి గతంలో ఎన్నడూ లేని రీతిలో వైట్‌హౌస్ చేపట్టిన న్యాయ పోరాటంలో ఇది ముందస్తు ఎదురు దెబ్బ. కాగా దీనిపై వైట్‌హౌస్ ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. గవర్నర్ పదవిని చేపట్టడానికి ముందుగానే లిసా తాకట్టు కుంభకోణానికి పాల్పడ్డారని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. అయితే ప్రభుత్వం చేస్తున్న వాదనలు ఆమెను తొలగించడానికి సరైన కారణమేనా అనే కీలక అంశాన్ని అమెరికా డిస్ట్రిక్ట్ జడ్జి జియా కాబ్ ఇచ్చిన రూలింగ్ పరిష్కరించలేదు. కాగా తానెలాంటి తప్పు చేయలేదని లిసా కుక్ చెబుతున్నారు. ఆగస్టు చివరిలో కుక్‌ను తొలగించడానికి ట్రంప్ చర్యలు మొదలుపెట్టారు. కానీ ఆమె తన పదవిలో వుంటారని ఫెడరల్ రిజర్వ్ పేర్కొంది.

## భాగ్యనగరంలో దంచికొట్టిన వర్షం




- హయత్‌నగర్ వద్ద మునిగిపోయిన జాతీయ రహదారి...
- హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం...
- జలమయమైన రహదారులు, ట్రాఫిక్‌కు అంతరాయం...

హైదరాబాద్ నగర ప్రజలను వర్షాలు వదలడం లేదు. ఇటీవల కురిసిన కుంభవృష్టి నుంచి తేరుకోకముందే బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో జీహెచ్ఎంసీ పరిధిలో భారీ వర్షం పడింది. మధ్యాహ్నం నుంచి పలు ప్రాంతాల్లో వర్షం సుమారు 2 గంటలుగా కురుస్తోంది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్‌తో పాటు అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్ సిటీ పరిసర ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. సుమారు గంటన్నర పాటు కురిసిన భారీ వర్షంతో 10.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. తార్నాక, ఓయూ క్యాంపస్, లాలాపేట్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. భారీవర్షంతో ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు జాతీయ రహదారి వరదనీటితో మునిగిపోయింది. ట్రాఫిక్‌కు ఎక్కడికక్కడ అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు కాలనీల్లో వరద నీరు రహదారులను ముంచెత్తింది. అటు పంజాగుట్ట, అమీర్ పేట్, మియాపూర్, కొండాపూర్?లోనూ భారీవర్షం ముంచెత్తింది. రోడ్లపై వరదనీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షానికి విజయవాడ– హైదరాబాద్ నేషనల్ హైవేపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు వరకు నీరు భారీగా ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి పట్టణం వైపుగా వెళ్లే వాహనాలు భారీ వరదనీటి కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోయయి. మరోవైపు వాహనదారులు ఇబ్బంది పడకుండా పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ప్రజలు ఇంటి నుంచి బయటకు అడుగు తీయాలంటేనే భయపడుతున్నారు. రోడ్లు వరదనీటితో చెరువులను తలపిస్తున్నాయి.

# రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది


- అవసరమైన నిధులను సమకూర్చటంతో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది...
- ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంలో ముందుంటాం...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...



తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని సూచించారు. తెలంగాణలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టుల విషయాలపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో రైల్వేతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి తోడ్పడే ప్రత్యేక రైల్వే లైనుతో పాటు పలు ప్రాజెక్టులను వివరించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్‌మెంట్ ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం తయారు చేసిందన్నారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా ఒకటిన్నర కిలోమీటరు దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్ – చెన్నై, హైదరాబాద్ – బెంగుళూరు హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్‌మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు.

## ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షం..

- కుప్పకూలిన పాత కలెక్టరేట్ భవనం...



ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కురిసింది. ఈ భారీ వర్షాలకు పాత కలెక్టరేట్ భవనం కుప్పకూలిపోయింది. పాత భవనంలో కలెక్టర్ కార్యాలయంలోని పలు శాఖలు పనిచేస్తున్నాయి. ట్రెజరీ కార్యాలయంలోని పాతబడిన పైకప్పు భారీ వర్షానికి ఒక్కసారిగా విరిగిపడింది. ట్రెజరీ కార్యాలయం ముందు విధులు నిర్వహిస్తున్న ఇద్దరు పోలీసులు తృటిలో ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారు. కార్యాలయం ఆవరణలోని ర్యాకులపై పైకప్పు పడడంతో అందులోని ఫైల్ సైతం ధ్వంసమయ్యాయి. జిల్లా పర్యటనలో ఉన్న ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలెక్టరేట్లో సమావేశానికి వచ్చే సమయానికి ముందు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం సమయం కావడంతో కార్యాలయం సిబ్బంది, జనం ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## పోలీసులపై రైతుల కన్నెర్ర



హైదరాబాద్ : ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీపై తెలంగాణలో తిరుగుబాటు మొదలైంది. కాంగ్రెస్ సర్కార్‌పై అన్ని వర్గాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అన్నదాతలు చీల్చిచెండాడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు రైతులను నిలువునా మోసం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డిపై అన్నదాతలు భగ్గుమంటున్నారు. సీఎం రేవంత్ పాలన కంటే కేసీఆర్ పాలనే బాగుండే అని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. అంతేకాదు కొంతమంది రైతులు కేసీఆర్‌ను తలచుకుని కన్నీరు పెట్టుకుంటున్నారు. గత కొద్ది రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా యూరియా సమస్య తలెత్తిన సంగతి తెలిసిందే. యూరియా కోసం రైతులు వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నారు. సరిపడా యూరియా లేకపోవడంతో పోలీసు పహారా మధ్య అన్నదాతలకు యూరియాను పంపిణీ చేస్తున్నారు. అయితే యూరియా కావాలంటూ ఆందోళనకు దిగిన అన్నదాతలను అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. యూరియా అడిగిన తోటి రైతును అరెస్ట్ చేయబోతే మిగతా రైతులందరూ మూకుమ్మడిగా పోలీసులపై తిరగబడ్డారు. సిద్దిపేట మండలం ఇర్కోడ్ గ్రామంలో ఈ ఘటన వెలుగు చూసింది. పోలీస్ గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు అన్నదాతలు. చివరకు అన్నదాతల ఆగ్రహానికి పోలీసులు గురికాక తప్పలేదు. రైతుల మూకుమ్మడి దాడి నుంచి తప్పించుకునేందుకు పోలీసులు యత్నించారు. ఎస్ఐకి కానిస్టేబుల్స్ ప్రొటెక్షన్‌గా నిలిచారు. ఒక్క యూరియా బస్తా కోసం అన్నం, నీళ్లు లేక తిరుగుతున్నాం.. అర్ధరాత్రి వచ్చి పడిగాపులు కాస్తున్నాం అని పోలీసులపై రైతులు మండిపడ్డారు.

## మోడీ అమిత్‌షాలకు అలాంటి ఉద్దేశం లేదు



జునాగఢ్ : ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారత రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశం మోడీ, అమిత్‌షాలకు లేదని ఖర్గే విమర్శించారు. బుధవారం ఖర్గే గుజరాత్‌లోని జునాగఢ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడడటమే. ప్రజాస్వామ్యంలో (ఎన్నికలలో) పోరాడటం సర్వసాధారణమే. కానీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడవే మా లక్ష్యం. మహాత్మాగాంధీ, సర్దార్‌వల్లభారుపటేల్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించిన భూమి ఇది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఈ ఇద్దరు మనకు అత్యంత గౌరవనీయులు. వారివల్లే దేశం ఐక్యం ఉంది. కానీ మరో ఇద్దరు వ్యక్తులు (మోడీ, అమిత్‌షా) మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కానీ కోరుకోవడం లేదు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నిలపై ఆయన స్పందించారు. 'మాకు మెజారిటీ లేదు. అయినప్పటికీ మాకు ఉన్నన్ని ఓట్లు వచ్చాయి' అని ఖర్గే అన్నారు. కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు.

## ఫ్రాన్స్‌లో రాజకీయ సంక్షోభం



ఫ్రాన్స్‌లో రాజకీయ సంక్షోభం తీవ్రతరమవుతోంది. ప్రధాని ఫ్రాంకోయిస్ బేరే తన పదవికి రాజీనామా చేశారు. ఫ్రాంకోయిస్ ప్రభుత్వంపై చట్టసభలో సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం గెలుపొందడంతో ఆయన పదవి నుంచి తప్పుకున్నారు. దీంతో దేశాధ్యక్షుడు ఎమ్మానుయేల్ మాక్రాన్ కేవలం 12 నెలల వ్యవధిలోనే నాలుగో ప్రధానిని నియమించాల్సి వచ్చింది. రక్షణ మంత్రి సెబాస్టియన్ లెకోర్ను ఫ్రాన్స్ తాజా ప్రధానిగా నియమితులయ్యారు. మరోవైపు ఫ్రాన్స్‌లో 'బ్లాక్ ఎవ్రిథింగ్' (ప్రతిదీ బ్లాక్ చేయి) పేరిట మొదలైన నిరసనోద్యమం ఊపందుకుంటోంది. వాస్తవానికి ఈ ఉద్యమానికి గత సంవత్స రమే అంకురార్పణ జరిగింది. దేశంలో ఎన్నికలు నిర్వహించాలని మాక్రాన్ తీసుకున్న నిర్ణయం ప్రజాగ్రహానికి కారణమైంది. రాజధాని పారిస్ సహా పలు నగరాలలో ప్రజలు రోడ్లను దిగ్బంధించి తన నిరసన తెలిపారు. వాహనాలు, నివాస గృహాలకు నిప్పు పెట్టారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. మాక్రాన్‌పై ఒత్తిడి తేవడికి నిరసనకారులు పోలీసులపైనే తిరగబడుతున్నారు. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. బస్సులను కూడా తగలబెట్టారు. రైళ్లను నిలిపివేశారు. విద్యుత్ లైన్లను ధ్వంసం చేశారు. సోషల్ మీడియా, ఎన్‌క్రిప్టెడ్ ఛాట్‌ల ద్వారా వ్యాప్తి చెందుతున్న ఈ నిరసనలకు ప్రస్తుతానికి ఎవరూ నాయకత్వం వహించడం లేదు. ఎక్కడికక్కడ ప్రజలే ఉద్యమంలో భాగస్వాములవుతున్నారు. ప్రభుత్వం ఏకంగా 80 వేల మంది పోలీసులను మోహరించినప్పటికీ నిరసనలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. నూతన ప్రధానిని నియమించినప్పటికీ ఆందోళనలు చల్లారడం లేదు. బడ్జెట్ కోతలపై ప్రజాగ్రహం మిన్నుముడుతోంది. దేశవ్యాప్తంగా 300 మంది నిరసనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# బడి కోసమే సైకిల్ 'బండి...



**మల్యాల, సెప్టెంబర్ 11(మన వార్త ప్రతినిధి)** కేంద్ర మంత్రి బండి సంజయ్ వివిధ సంస్థల నుంచి సేకరించిన నిధులతో కొనుగోలు చేసిన సైకిళ్లను 'మోదీ కానుక' పేరుతో మల్యాల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి సౌలభ్యంగా ఉండడానికి వీటిని అందజేస్తున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. దీంతోపాటు విద్యార్థులకు రవాణా భారం కూడా తగ్గుతుందని, సమయం ఆదావుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ జయసింహ, ఎంపీఓ ప్రవీణ్, ఈవో శ్రీకాంత్ తో పాటు, బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం, బోట్ల ప్రసాద్, జనగాం రాములు, రమ, చక్రంగౌడ్, రవి, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవ సేవలపై అవగాహన



**మల్యాల, సెప్టెంబర్ 11(మన వార్త ప్రతినిధి)** మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ప్రసవ సేవల ప్రయోజనాలు, సురక్షిత ప్రసవ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణ, ప్రసవానికి ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, ప్రభుత్వ పథకాలు తదితర విషయాలను గర్భిణీలకు వివరించారు. కార్యక్రమంలో వైద్యులు జైపాల్ రెడ్డి, శ్యామ్, మౌనిక, సిహెచ్ఓ జ్యోతి, ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

## బ్యాంక్ మేనేజర్ ను సన్మానించిన జహంగీర్ గౌడ్



**గజ్వేల్ సెప్టెంబర్ 11 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన గురువన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు జహంగీర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపి వినియోగదారులకు అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని బ్యాంక్ మేనేజర్ కు తెలపడం జరిగిందని అన్నారు

## రైతులను ఎరువుల కోసం బిచ్చగాళ్లుగా మార్చవద్దు రైతు సంఘం



**-ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 11 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ సొసైటీ ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమానికి భూక్య శంకర్ అధ్యక్షత వహించగా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, రైతు సంఘం అధ్యక్షులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ యూరియా కోసం రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తున్నారని, ప్రభుత్వం రైతులను బిచ్చగాళ్లుగా మారుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ దగ్గర యూరియా కోసం రైతులు బారులు తీరుస్తున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని, పంటలకు సకాలంలో ఎరువులు అందకపోతే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన కోటా సరఫరా చేయకపోవడమే కాకుండా ఉద్దేశపూర్వకంగా సబ్సిడీ కోత విధిస్తూ, నానో యూరియాను రైతులకు బలవంతంగా మోపాలని చూస్తోందని విమర్శించారు. విదేశీ దిగుమతులకూ సరైన ఇండెంట్ వేయడంలేదని, తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీ చేయడంలో విఫలమైందని నాయకులు మండిపడ్డారు. తక్షణమే ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లగొపు పుల్లయ్య, చప్పిడి వెంకటేశ్వర్లు, లింగయ్య, సత్యనారాయణ, బచ్చలకూర శ్రీను తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఏ.ఐ. టూల్స్‌పై శిక్షణ ఇవ్వాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-వేములవాడ అర్బన్ లోని కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ....**

**వేములవాడ, సెప్టెంబర్ 11( మన వార్త ప్రతినిధి)**

విద్యార్థులకు ప్రస్తుత ఆధునిక ఏఐ టూల్స్ పై శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని వంటగది, స్టోర్ రూము, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతి రోజు అందిస్తున్న భోజన, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు చుట్టూ అపరిశుభ్రత, రహదారి, విద్యాలయం భవనానికి ప్రహరీ లేనట్లు గమనించారు. విద్యాలయం ఆవరణను శుభ్రంగా చేయాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్డు, ప్రహరీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పాఠాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని. పాఠశాలలోని 7వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు మ్యాథ్స్, సోషల్, సైన్స్ ఎకనామిక్స్ కంప్యూటర్స్ పాఠాలను బోధించారు. ఇంటర్ విద్యార్థులకు కంప్యూటర్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులను ఉదయం బ్రేక్ ఫాస్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు తరగతి గదికి వచ్చే ముందు పాఠాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని వచ్చి విద్యార్థులకు సరిగ్గా విద్యాబోధన చేయాలని ఆదేశించారు.

## అర్హులకు చేయూత ఫించన్ పథకం లబ్ధి చేకూరేలా చర్యలు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్




**-చేయూత పెన్షన్ల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్....**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి )**

అర్హులకు చేయూత ఫించన్ పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేయూత పెన్షన్ల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పి.పి.టి. ద్వారా డైరెక్టర్ సెర్ప్ గోపాల్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, చేయూత పథకం కింద వృద్ధులకు, దివ్యాంగులకు, హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు, వితంతువులకు, నేతన్నలకు, గీత కార్మికులు, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, బీడి టేకేదార్లు, డయాలసిస్, ఫిలేరియా పెషెంట్లకు ప్రభుత్వం పెన్షన్ అందిస్తుందని అన్నారు. ప్రస్తుతం వృద్ధుల పింఛన్ తీసుకుంటున్న వారు మరణిస్తే వారి స్థానంలో జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేయడం, హెచ్.ఐ.వి, డయాలసిస్ పింఛన్ పోర్టల్ ఓపెన్ ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ సంబంధించి రెండు రిజిస్టర్లు మెయింటెన్ చేయాలని ఒక రిజిస్టర్ లో మంజూరు చేసిన ఫించన్ దారుల వివరాలు, మరో రిజిస్టర్ లో అర్హత ఉన్న లబ్ధిదారుల వివరాలు రాయాలని, ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ దారులు మరణిస్తే వెంటనే పెన్షన్ వారి జీవిత భాగస్వామి కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ జారీ వివరాల రిజిస్టర్ పక్కాగా మెయింటైన్ చేయాలని అన్నారు. బర్త్, డెత్ సర్టిఫికెట్ 6 నెలల లోపు మాత్రమే స్థానికంగా పంచాయతీ కార్యదర్శులు జారీ చేయాలని, 6 నెలల తర్వాత రెవెన్యూ డివిజన్ అధికారికి మాత్రమే ఆ హక్కు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చేయూత పింఛన్ దారులు మరణిస్తే వెంటనే చనిపోయినట్లు మార్కింగ్ చేయాలని అన్నారు. ఆధార్ కార్డు, డెత్ సర్టిఫికెట్ ,బ్యాంక్ పాస్ పుస్తకం రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం మొదలగు పత్రాలతో వీటిని పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు నేతన్న కుటుంబాలలో ఈ పథకానికి ఎవరైనా అర్హులు ఉంటారు లేదు పరిశీలించి ప్రతిపాదన సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్ సెర్ప్ గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శుల, వార్డ్ ఆఫీసర్లు పోస్టల్ సిబ్బంది సెక్షన్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావును కలిసిన గుడాల శేఖర్ గుప్త



**గజ్వేల్ సెప్టెంబర్ 11 మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు గుడాల శేఖర్ గుప్త గురువారం హైదరాబాద్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావును,మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గుడాల శేఖర్ గుప్త మాట్లాడుతూ హైదరాబాద్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు తో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావును మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని జర్నలిస్టులు ప్రజా సమస్యల మీద వార్త కథనాలు రాస్తూ ప్రజలకు అండగా ఉండాలని, నిష్పక్షపాత వార్తలు రాసిన సమాజ హితం కోసం పనిచేయాలని జర్నలిస్టుల సంక్షేమానికి బిజెపి కట్టుబడి ఉందని రామ చందర్ రావు తెలిపారని అన్నారు

## మీలాద్-ఉన్-నబి ఆహ్వానం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రతినిధులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 11 మన వార్త :** ప్రవక్త మొహమ్మద్ సాహెబ్ 1500వ జయంతి మీలాద్-ఉన్-నబీ మహోత్సవానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంలో డోలి రమేష్,మహమ్మద్ జావీద్,చెలిమెల మహేష్,శోభన్,అఫ్జల్, రషీద్,అహ్మద్, సికందర్, ఉస్మాన్,హాఫిజ్, జహూర్ తదితరులు పాల్గొన్నారు. ప్రవక్త బోధనలు అయిన శాంతి, సోదరభావం, మానవ సేవ వంటి విలువలను ఈ మహోత్సవం ద్వారా ప్రజలకు చేరవేయాలని ప్రతినిధులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆహ్వానాన్ని స్వీకరించి, పర్వదినానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు, ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సిటిజన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 11 మన వార్త** :అల్వాల్ సర్కిల్ లోని సిటిజన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు కాలనీ నివాసులు 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ ని కలిసారు. ఈ సందర్భంగా కాలనీలో పలు అభివృద్ధి పనుల కోసం విజ్ఞప్తి చేశారు. వీటిలో సీసీ రోడ్ల మరమ్మతులు, హై-టెన్షన్ రోడ్ వీబీర్ గార్డెన్ నుండి పంచశీల ఎంక్లేవ్ వరకు డ్రైనేజ్ వ్యవస్థ, బాక్స్ డ్రైనేజ్ ఏర్పాటు, సెంట్రల్ డివైడర్ నిర్మాణం, రహదారుల అందాల అభివృద్ధి వంటి పనులు ఉన్నాయి. సమావేశంలో అధ్యక్షులు కె.వీ. ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులు ఏం. భిక్షాపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏం. నీలవేణి,.ఏం.విగ్నేశ్వర్, విక్కీ తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కార్పొరేటర్ ని సన్మానించి, ఆత్మీయంగా అభినందనలు తెలిపారు. కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసి,కాలనీ అభివృద్ధి కోసం ఎప్పుడూ సహకరిస్తాను. త్వరలోనే కాలనీని సందర్శిస్తాను అని హామీ ఇచ్చారు.

## ఫీజు రియంబర్స్మెంట్, మెస్ ఛార్జీలు వెంటనే విడుదల చేయాలి...



**-ఏబీవీపీ నాయకులు ప్రశాంత్...**

**రామయంపేటసెప్టెంబర్ 11 ( మన వార్తా ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట బస్టాండ్ వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏబీవీపీ నాయకుడు ప్రశాంత్ నేతృత్వంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై. రహదారిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినా ఇప్పటి వరకు విద్యార్థుల స్కాలర్షిప్‌లు విడుదల చేయలేదని. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు చదువును కొనసాగించడంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్ చార్జీలు కూడా ఆలస్యమవుతున్నాయని. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అనేకమంది విద్యార్థులు మధ్యలోనే చదువును మానేయాల్సిన పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్కాలర్షిప్‌లు విడుదల చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు హెచ్చరించారు.

## రాకేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**సెప్టెంబర్ 11 మన వార్త ప్రతినిధి కూకట్పల్లి** కూకట్ పల్లిలో స్టీల్ వ్యాపారి రాకేష్ భార్యను దారుణంగా హత్య చేసిన ఇద్దరు పనివాళ్ళ ను కటినంగా శిక్షించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫలం అయింది అని, కూకట్ పల్లి లో తరచూ హత్యలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చిన్నపిల్ల సహస్ర హత్యకేసు, కే.పి.హెచ్.బి లో వృద్ధ దంపతులను కట్టేసి డబ్బులు ఎత్తుకెళ్లారు అని గుర్తు చేశారు. హోం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు పోలీసు శాఖ పై దృష్టిసారిచట్లేదు అని అన్నారు. ఇప్పటికైనా శాంతి భద్రతలు పై దృష్టి పెట్టాలని, తప్పు చేయాలన్న ఆలోచనే రాకుండా నిందితులకు కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సొంత నిధులతో మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ




**సెప్టెంబర్ 11 కూకట్పల్లి మన వార్తా ప్రతినిధి.** గురువారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట డివిజన్ మాతాజీ నగర్ లో 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురభి వాణి దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారని ,ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కృషి చేసేందుకు తనవంతు సహాయంగా వారికి శిక్షణ ఇప్పించి తమ సొంత నిధులతో కుట్టుమిషన్లు అందించడం జరుగుతుందని. ఇప్పటికే నియోజకవర్గంలో 2000 మందికి పైగా అందించామని ఇకముందు కూడా ప్రతి సంవత్సరం శిక్షణ ఇప్పించి వారికి కుట్టు మిషన్లు అందించే దిశగా కృషి చేస్తున్నామని. ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న ఖార్డ్ సంస్థ అధినేత సుమన్ మంజులత దంపతులను అభినందించారు. వారికి శిక్షణ అందించి సరైన నైపుణ్యం అందిస్తున్నందుకు వారు చేసే సేవా కార్యక్రమాలకు అభినందిస్తున్నానని అన్నారు. అలాగే మహిళలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని ,ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తనని నేరుగా సంప్రదించవచ్చని గుర్తు చేశారు. అదేవిధంగా సురభి వాణి దేవి మాట్లాడుతూ మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడి ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఖార్డ్ సంస్థ అధినేతలు మంజులత దంపతుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్. జనరల్ సెక్రెటరీ నరేష్ ,మహిళ ప్రెసిడెంట్ సునీత ,మాతాజీ నగర్ సీనియర్ నాయకులు గంగారం తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్మీడియట్ అడ్మిషన్లు పెరిగేలా చూడాలి...



**-ఇంటర్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలి...**

**-జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి** ప్రైవేట్ , ప్రభుత్వం కాలేజీ లలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ ఇంకా పెరిగేలా చూడాలని , ఇంటర్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని , జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఇంటర్మీడియట్ లో ఇంకా అడ్మిషన్ పేరిగేలా చూడాలన్నారు. ఇంటర్ పరీక్షలో ఉత్తమ ఫలితాల సాధన కై తీసుకోవాల్సిన కార్యాచరణ పైన జిల్లాలోని అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ లతో అదనపు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ అనే దశ చాలా కీలకమైనదని , ఇంటర్ విద్యలోనే విద్యార్థుల భవిష్యత్ ఉన్నత చదువుకు వెళ్లే అవకాశం ఉందని , వారి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబంధించిన వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా మొదటి , రెండవ సంవత్సరాల వారిగా టీచర్లు వచ్చే పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించుటకై తీసుకోవలసిన కార్యాచరణను రూపొందించాలన్నారు. ఇంటర్ విద్యలో కూడా ఉత్తమ ఫలితాలు రావాలన్నారు. ఈ సమావేశం లోజిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి , కేజీవీబీ , మోడల్ స్కూల్ , అన్ని సంక్షేమ కళాశాల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 11 (మన వార్తా ప్రతినిధి)** : రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేది, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలాధికారులతో ఎమ్మెల్యే కుంభం అనిల్ సమీక్ష...



**-మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చ సమావేశం...**

**-దసర దీపావళి కల్లా మండలంలో ఎలాంటి సమస్యలు ఉండకూడదని అధికారులకు ఆదేశాలు జారీ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల యంపిడివో కార్యాలయంలో గురువారం రోజు గ్రామ పంచాయితీ కార్యదర్శులు మరియు స్పెషల్ అధికారులు , గ్రామ పాలన అధికారులు , వార్డు ఆఫీసర్స్ , ఎలక్ట్రిసిటి , ఆర్ డబ్ల్యు ఓ ఎస్ ఇతర అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్న సమస్యలను అడిగి మరి తెలుసు కున్నారు. దసర , దీపావళి పండుగలు వస్తున్న సందర్భంగా గ్రామాలలో వీధి దీపాలు , కరెంట్ , తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని మండలాధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో యంపిడివో , యంపివో , మున్సిపల్ కమీషనర్ , స్థానిక తహసిల్దార్ తదితరులు పాల్గోన్నారు.

## హెపటైటిస్-బి వ్యాక్సిన్ ను తప్పనిసరిగా తీసుకోవాలి...



**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి** ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ హెపటైటిస్ బి వ్యాక్సిన్ ను తప్పనిసరిగా తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ సూచించారు. నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం రోజు ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ "సిహెచ్సి" లో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్-బి వ్యాక్సిన్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే సిబ్బంది.. తాము చేస్తున్నటువంటి పనిలో భాగంగా తెలిసో తెలియకనో వృత్తిలో భాగంగా హెపటైటిస్-బి బారిన పడే ఆస్కారం ఉంటుందన్నారు. ఆస్పత్రిలో పనిముట్లు , సిరంజలు , బెడ్లు , ఫ్లోరో , ఇతర కలుషిత వ్యర్థాలను తాకినప్పుడు ఈ వ్యాధి బారిన పడితే సిరోసిస్ కాలేయం పనిచేయక , కాలేయ క్యాన్సర్ సోకే అవకాశం ఉందన్నారు. అందువల్ల హెల్త్ కేర్ సిబ్బంది అందరూ ముందస్తుగా హెపటైటిస్-బి వాక్సినేషన్ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్క సిబ్బంది హెపటైటిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని కోరారు. జిల్లాలో మొట్టమొదటగా ఆలేరు కమ్యూనిటీ ఆసుపత్రిలో ఈ హెపటైటిస్-బి వాక్సినేషన్ ప్రోగ్రాంను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని మిగతా అన్ని ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందికి ఈ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ వ్యాక్సినేషన్ మూడు డోసుల్లో ఉంటుందని , ప్రస్తుతం విచ్చేయ డోసు జీరో డోస్ అని , మిగిలిన రెండు డోసులను కూడా నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయాన్ని కనుకూలంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ పర్యవేక్షణ అధికారిని డాక్టర్ సాయి శోభ గారు మాట్లాడుతూ సిబ్బందికి ఉన్న అపోహాలను నివృత్తి చేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్ , జిల్లా ప్రోగ్రాం అధికారులు , డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యశోద , ఇమినైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ , ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఏ. వీణ , హెల్త్ ఎడ్యుకేటర్ భువనగిరి సత్య నారాయణ , జిల్లా ఎపిడిమాలజిస్ట్ నర్సింహా , హెచ్ ఇ ఓ యాకయ్య , వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె దవాఖానని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**-పేషెంట్ లకు మెరుగైన వైద్య సేవలను అందంచాలి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి** వైద్యులు , సిబ్బంది అందుబాటు లో ఉండి పేషెంట్ లకు మెరుగైన సేవలను అందిచాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురు వారం రోజు బీబీనగర్ మండలం రాఘవాపూర్ గ్రామంలో పల్లె దవాఖానని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..పల్లె దవాఖానలో ఎంఎల్ ఎచ్ పి లు , వైద్య సిబ్బంది రోజు వస్తున్నారా..లేదా అని అటెండన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎం ఎల్ ఎచ్ పి లేకపోవడంతో ఎక్కడికి వెళ్లారని ఆరా తీశారు. ఏంఎల్ ఎచ్ పి అందుబాటులో లేకుండా బీబీనగర్ కి పి ఎచ్ సి కి వెళ్లారని సిబ్బంది తెలుపడంతో రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పల్లె దవాఖానలో ప్రజలకి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మీటింగ్స్ ఏమైనా ఉంటే సాయంత్రం 4 గంటల తరవాత పెట్టుకోవాలని చెప్పడం జరిగింది. మీ పరిధిలో రోజు వచ్చే ఓపీ రిజిస్ట్రార్ సరిగా మెయింటైన చేయాలని అన్నారు. ఈ పల్లె దవాఖాన పరిధిలోఎంత మంది గర్భిణిల వచ్చారని పరిశీలించారు. రిజిస్టర్ , ఈ డి డి ల రిజిస్టర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గర్భిణిలు ప్రతి నెల చెకప్ కి వస్తున్నరా..లేదా చూసు కోవాలి , డెలివరీల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వ ఆసుపత్రిలో సాదారణ ప్రసావాలు అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హాలో బీసీ చలో కామారెడ్డి



**-రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపు...**

**వరంగల్ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి):**విద్యా,ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని తెలిపేందుకు.బీజేపీ,బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రంలోని బీసీలంతా సెప్టెంబర్ 15వ తేదీన కామారెడ్డికి లక్షలాదిగా తరలిరావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించామని,అనంతరం బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేశామని గుర్తు చేశారు.గురువారం మంత్రుల నివాస సముదాయంలోని రాష్ట్ర రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఈ నెల 15 తేదీన కామారెడ్డి లో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తదితరులతో మంత్రి సురేఖ సమావేశం అయ్యారు. కామారెడ్డి సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని.పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్,సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్టు చెప్పారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.అందుకే స్థానిక సంస్థల్లో 42శాంతం రిజర్వేషన్లను బీసిల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ,రాష్ట్రంలోని బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని సమావేశంలో మంత్రులంతా సమిష్టిగా అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సాధించామని వివరించారు.ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని మంత్రి సురేఖ గుర్తు చేశారు.ఈ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవలంభించాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించినట్టు వివరించారు.

## సుబేదారి పోలీసులకు పట్టుబడిన పేకాటరాయుళ్లు



**హనుమకొండ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని జులైవాడలోని ఓ ఇంటిలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించింది.గుట్టుగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను సుబేదారి పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి రూ. 1,04,000 నగదు మరియు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.పేకాటరాయుళ్లను పూర్తిగా విచారించడానికి,సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై సంబంధిత కేసు నమోదు చేసి నారు.సుబేదారి సీఐ రంజిత్ కుమార్ ఈ చర్యలో ముఖ్య పాత్ర పోషించిన సుబేదారి ఎస్సై రామారావు,క్రైమ్ కానిస్టేబుల్ మారేపల్లి.ప్రభాకర్ మరియు కానిస్టేబుళ్లు అఖిల్,ప్రమోదులను అభినందించారు.ప్రజలందరూ చట్టాన్ని గౌరవించి,ఇలాంటి అక్రమ చర్యల్లో పాల్గొనకుండా అప్రమత్తంగా ఉండాలని సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## మల్కాజ్గిరి డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన




**వేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 11 మన వార్త** :మల్కాజ్గిరి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. ఆర్. కే. నగర్ పరిశీలన ప్రస్తుతం జరుగుతున్న వర్షపు నీటి ఇంకుడు గుంతల పనులను పరిశిలించారు. భారి వర్షాల సమయంలో రోడ్లపైకి వచ్చే వర్షపు నీరు సులభంగా ఇంకుడు గుంతల్లోకి వెళ్లేలా సరికొత్త డిజైన్ చేయాలని అధికారులను కోరారు. సఫిలగూడ మినీ ట్యాంక్ బండ్ నిమర్జనానికి ఉపయోగించిన నీటిని మోటార్ల ద్వారా బయటకు పంపించి, బేబీ పాండ్ శుభ్రం చేసి బతుకమ్మ పండుగకు సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రమేష్, నందు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



**-నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం...**

**హనుమకొండ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి):**పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గురువారం 10 వ డివిజన్ కాపువాడ మరియు 11 వ డివిజన్ లలో రూ. 60 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రాధాన్యత పరంగా అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.శంకుస్థాపన చేసిన ప్రతి పనిని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంతిన్నామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఆయా డివిజన్ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,దేవరకొండ విజయ సురేందర్,డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్,సంగీత్ మరియు ముఖ్య నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీపై బిజెపి కార్పొరేటర్ శ్రావణ్ ఆగ్రహం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 11 మన వార్త :** మల్కాజ్గిరి ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ పై తీవ్ర అసంతృప్తి.మల్కాజ్గిరి ఏరియా హాస్పిటల్లో అనేక సమస్యలు ఉన్నందున, వాటి పరిష్కారానికి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ పెట్టాలని గతంలో స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ ను కోరడం జరిగింది.జరిగిన సమావేశానికి స్థానిక కార్పొరేటర్ను ఆహ్వానించకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. సమస్యలు ప్రస్తావనకు రాకుండా చేయడానికి ఇలాంటి చర్యలు తీసుకోవడం సరైంది కాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు తగిన న్యాయం జరగడం లేదని,స్థానిక ప్రజా ప్రతినిధులను తప్పనిసరిగా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీలో భాగస్వాములను చేయాలని కోరారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి స్టేట్ టీచర్స్ యూనియన్




**-రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్...**

**గంభీరావుపేట సెప్టెంబర్ 11 మనవార్త ప్రతినిధి...**

గంబీరావుపేట: ఎస్ టి యు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో సభ్యత్వం స్వీకరించి అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు ఎస్టియు గంభీరావుపేట మండల శాఖ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం ఉన్నారు. ఎన్నికలలో ఎస్ టి ఓ గంభీరావుపేట మండల అధ్యక్షులుగా రాజు, మండల ప్రధాన కార్యదర్శిగా నరేష్ కుమార్, కోశాధికారిగా రేఖ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం లు నూతన మండల శాఖను అభినందించారు. ఉపాధ్యాయ, విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి అన్ని విభాగాల్లో ఎంఈఓ, డిప్యూటీ ఇఓ, జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు కల్పించాలని కోరారు. గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. అన్ని జిల్లాల్లో ఇప్పటికే నిధులు విడుదల చేశారని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేసి, సిసిఎల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2023 లో ఇవ్వాల్సిన పి.ఆర్.సి ఇంతవరకు ఇవ్వలేదని, మరో పి.ఆర్.సి గడువు సమీపించేలా ఉందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పి.ఆర్.సి నివేదిక ఉత్తర్వులు తెప్పించి, అమలు చేయాలని కోరారు.

## ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి):**వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం తనిఖీ చేశారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మూడు నెలలకోసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ హనుమకొండ జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ తనిఖీ చేశారు.ఈవీఎం లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈవీఎం గోదాంల ఉన్న భద్రతా చర్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకుని పరిశీలించారు.అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వుల ననుసరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలను భద్రపర్చిన గోదాం ను కూడా పరిశీలించి,నియమిత గోదాంనకు తరలించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్,హనుమకొండ,పరకాల తహసీల్దార్లు రవీందర్ రెడ్డి,విజయ లక్ష్మీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాస రావు, శ్యామ్ సుందర్,రజనీకాంత్,సయ్యద్ ఫైజుల్లా,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలపై తుర్కపల్లి బటన్ గూడ బస్తీలో నాలా శుభ్రపరిచిన జిహెచ్ఎంసి బృందం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 11 మన వార్త :**మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, మచ్చబొల్లారం 133 డివిజన్ పరిధిలోని తుర్కపల్లి బటన్ గూడ బస్తీలో నాలా శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టబడింది.బిఆర్ఎస్ నాయకుడు మహేష్ చెలిమెల ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి అధికారులు హైడ్రా టీం సహాయంతో నాలాలో పేరుకుపోయిన సిల్ట్ మరియు చెత్తను తొలగించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, కాలనీలోని మురుగు, దుర్వాసన, దోమల సమస్యలు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇటువంటి శుభ్రత చర్యలు నిరంతరం కొనసాగుతాయని జిహెచ్ఎంసి అధికారులు స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకి, బిఆర్ఎస్ నాయకుడు మహేష్ చెలిమెలకి మరియు జిహెచ్ఎంసి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# 10/- రూపాయలకే వైద్యం

**-డా.మోకాళ్ళ వెంకటేశ్వరరావు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుర్గంపాడు మండలం** రాజీవ్ నగర్ ఆదివాసి గ్రామంలో ప్రముఖ వైద్య సేవకులు డాక్టర్. మోకాళ్ళ వెంకటేశ్వరరావు (ఎం.బి.బి.ఎస్) (ఎం.డి) జనరల్ ఫిజీషియన్. క్యాంపు నిర్వహించి పది రూపాయల కన్సల్టెన్సీ ఫీజుతో ప్రజలకు వైద్యం అందించి వేల రూపాయల ఔషధాలను ఉచితంగా పంపిణీ చేశారు. పెద్దపెద్ద కార్పొరేట్ హాస్పిటల్లు రోగులను దోచుకునే ఈ రోజుల్లో పది రూపాయలకే వైద్యం అందించడం పట్ల ఆదివాసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక మారుమూల ఆదివాసి గ్రామంలో ఒక సాధారణ వ్యక్తిగా వైద్య సేవలు చేయడంతో ఆ గ్రామ ప్రజలు డాక్టర్ ను అభినందించారు. ఈ ప్రజా వైద్యున్ని సంప్రదించాలనుకుంటే కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లిలో గల శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ నందు 24 గంటలు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఈ క్యాంప్ కార్యక్రమంలో సుమారు 200 మందికి వైద్యం అందించారు పేద ప్రజల పట్ల తను చూపిన ప్రేమను మరువలేనిదని ధనసరి మోషే డాక్టర్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధనసరి మోషే, మస్క సన్న,బద్రు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు..




**జమ్మికుంట, సెప్టెంబర్ 11( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. కళాశాలలోని డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఫ్రెషర్స్ డే పార్టీని ఏర్పాటుచేశారు. ఈ ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ పారిశ్రామిక వేత్త బచ్చు భాస్కర్ విచ్చేసారు. ఈ సందర్భంగా బచ్చు భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. కళాశాలకు, గురువులకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకరావాలన్నారు. కాగా కళాశాలలో ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త బచ్చు భాస్కర్ ను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఫ్రెషర్స్ డే పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, ఆట పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రెటరీ గణేష్ , అకడమిక్ కో-ఆర్డినేటర్ రాజేంద్రం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి ఎమ్మెల్యే పేరుతో ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్...



**-ఫేక్ ఐడితో సైబర్ నేరగాళ్ల మోసం...**
**-సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి...**
**-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**పెబ్బేరు. సెప్టెంబర్11 (మన వార్త ప్రతినిధి)** సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. సామాన్యుల నుంచి ప్రజాప్రతినిధులు, పబ్లిక్ సర్వెంట్లను కూడా వదలడం లేదు. పబ్లిక్ సర్వెంట్లు,సైబర్ నేరగాళ్లు ప్రజాప్రతినిధుల పేర్లతో అమాయలకు టోకరా వేస్తున్నారు. తాజాగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేరిట ఫేక్ ఫేస్‌బుక్ ఐడీ క్రియేట్ చేశారు కేటుగాళ్లు. ఆ ఎఫ్‌బీ డీపీగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫోటోను పెట్టారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి చేరడంతో ఆయన అలర్ట్ అయ్యారు. తన అనుచరులందరినీ అప్రమత్తం చేశారు. "నా పేరు మీద ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కొత్త ఫేస్ బుక్ ఐడీ క్రీట్ చేశారు. ఈ ఫేస్ బుక్ డీపీగా నా ఫోటో పెట్టారు.నేను దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తాను. నా పేరుతో కొత్తగా క్రియేట్ చేసిన ఫేస్ బుక్ ఐడీ నాది కాదు. ప్రజలు ఎవరూ మోసపోవద్దు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి." అని ఎమ్మెల్యే క్లారిటీ ఇవ్వడంతో పాటు ప్రజలను అలర్ట్ చేశారు.

# తేజస్వి స్కూల్ లో విద్యార్థి మృతి




**-స్కూల్ యజమాన్యం నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మృతి చెందాడని బంధువుల ఆవేదన...**

**హనుమకొండ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ నడి ఒడ్డులో నయింనగర్ లోని తేజస్వి హైస్కూల్లో గురువారం ఉదయం 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆకస్మాత్తుగా మరణించాడు. వివరాలలోకి వెళితే తేజస్వి హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న జయంత్ (15) సం. జయంత్ రోజు లాగే గురువారం కూడా స్కూల్ కి వెళ్లాడు.స్కూల్ పరిసర ప్రాంతంలో తోటి విద్యార్థులతో కలిసి గేమ్స్ ఆడుతున్న తరుణంలో విద్యార్థి జయంత్ ఆకస్మాత్తుగా కుప్పకూలి మరణించాడు.ఈ సంఘటనపై విద్యార్థి కుటుంబాలు విషాదఛాయలు కమ్ముకున్నాయి. ఈ ఆకస్మిక మరణంతో తోటి విద్యార్థుల, తల్లిదండ్రులు భయాందోళన గురవుతున్నారు. విద్యార్థి అకస్మాత్తుగా ఉదయం 11 గంటల సమయంలో మృతి చెందిన జిల్లా విద్యా శాఖ అధికారులు మాత్రం సాయంత్రం 4 గంటలకు తేజస్వి స్కూల్ కి రావడం పై విద్యార్థి తల్లిదండ్రులు,పలువురు ప్రజా సంఘ నాయకులు విద్యార్థి నాయకులు పలువిధాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి జయంత్ తల్లిదండ్రులను, బంధువులను జరిగిన ఘటన పై వివరాలు అడుగాగ స్కూల్ స్కూల్ యాజమాన్యం విద్యార్థికి ఫిట్స్ వచ్చి పడిపోయాడు అని నిర్లక్ష్య సమాధానం చెప్పారని ఆవేన వ్యక్తం చేస్తున్నారు.స్కూల్ సీసీటీవీ ఫుటేజీలో మాత్రం విద్యార్థి స్కూల్ గ్రౌండ్ హాట్ స్ట్రోక్ వచ్చి పడిపోయినట్లు కనబడుతుండగా స్కూల్ యాజమాన్యం మాత్రం ఫిడ్స్ వచ్చి పడిపోయాడని అబద్ధం చెబుతున్నారని,స్ట్రోక్ వచ్చి పడిపోయిన సమయంలో పిసీఆర్ చేస్తే తమ బాబు బతికేవాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ బాబు పడిపోయి మృతి చెందిన కూడా తమకు తెలియకుండానే బయట ఉన్న హాస్పిటల్స్ లో చూపించి చివరిగా చనిపోయాడని తమకు తెలియజేశారని విద్యార్థి తల్లిదండ్రులు,బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలోనే మృతి చెందిన విద్యార్థిని కావాలని సమయం గడపడానికి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపకుండా బయట ఆస్పత్రులు చూపించడం ఇది ఎంతవరకు సమంజసమని విద్యార్థి,తల్లిదండ్రులు,బంధువులు స్కూల్ యాజమాన్యానికి ప్రశ్నిస్తున్నారు.మృతి చెందిన విద్యార్థి జయంత్ ప్రస్తుతం స్కూల్ గ్రౌండ్ లో తమ ఆరోగ్యం అంతగా సహకరించనప్పటికీ స్కూల్ పీఈటి అతనితో వ్యాయామం చేపించడం గేమ్స్ ఆడాలని ఒత్తిడి తేవడం దీని కారణంగానే విద్యార్థి మృతి చెందాడని విద్యార్థి తల్లిదండ్రులతో పాటు పలువురు విద్యా సంఘం నాయకులు,ప్రజా సంఘ నాయకులు మండిపడుతున్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 11( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండల కేంద్రంలోని వావిలాల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం శిధిలావస్థకు చేరగా అందులో విధులు నిర్వర్తించే అధికారులకు,రైతులకు ఇబ్బందికరంగా ఉంటుంది.నూతన భవన నిర్మాణం కోసం పంచాయతీరాజ్ శాఖ నుండి రూ.20 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.పంచాయితీ నూతన భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు.ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్నా సదానందం హాజరై భూమి పూజ చేశారు. ఈ నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తేవాలని సదరు కాంట్రాక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమములో గ్రామపంచాయతీ డీ ఈ శ్రీకాంత్, ఏ ఈ శివ కుమార్,కార్యదర్శి రాము,నూకల రాజేశం, గోపాల చ్యారీ, మాజి ఎంపీటీసీ లు మర్రి మల్లేశం,పొన్నం మొండ్రాజు,ప్రాథమిక వ్యవసాయ సంఘం సభ్యులు రాజమౌళి,పొన్నం తిరుపతి గౌడ్,కొండ అర్జున్,మర్రి వేణు,దాసు,సదానందం,వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల కాంగ్రెస్ లో వర్గ పోరు లేదు



**-సెప్టెంబర్11బీ హన్మకొండ జిల్లాబీ పరకాల పట్టణం...**

**(మన వార్త ప్రతినిధి రమేష్)** పరకాల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గ పోరు లేదని ఆ పార్టీకి చెందిన నాయకులు తెలిపారు. గురువారం పరకాల పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొందరు కాంగ్రెస్ పార్టీ ఐక్యతను చూసి ఓర్వలేక పార్టీలో గ్రూపు తగాదాలు ఉన్నాయని ప్రచారం చేయడం పద్ధతి కాదన్నారు. పరకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వెనకాలే ఉంటూ ఆయన చేసే అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అవుతున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త కలయికతో అందరం కలిసి సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు వారు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పరకాల పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలను, గ్రామాలను అభివృద్ధి చేస్తున్న రేవూరి ప్రకాష్ రెడ్డికి అండగా ఉండి ప్రతి కార్యకర్త అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నట్లు పేర్కొన్నారు. పరకాల పట్టణంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాన్ని చూపించిన వ్యక్తిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని పరకాల ప్రజలు ఎన్నింటికి మరువరని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, నడికుడ మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్,సంగం,గీసుకొండ,15,16,17,డివిజన్ అధ్యక్షుల తోపాటు సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏ సీ టి అధికారులు సోదాలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 11( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర సెల్స్ టాక్షి అధికారులు గురువారం పట్టణంలోని పలు షాపులలో సోదాలు నిర్వహించారు. జిల్లా వీ సి టి ఓ మాదయ్య, ఏ సి టి ఓ భిక్షపతి తో పాటు సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి గణేష్ ఫ్యాన్సీ స్టార్,లక్ష్మి వెంకటరమణ ట్రెడర్స్ దుకాణాల తోపాటు పలు షాపులలో తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో అంబార్ ,గుట్కాల విక్రయాలు ముమ్మరంగా జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.సోదల అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక పంపించి ఏమైనా అవకతవకలు జరిగితే వీరిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## వార్డు అధికారుల బదిలీలతో పుర పాలన సజావుగా సాగేనా..




**జమ్మికుంట/హుజూరాబాద్,సెప్టెంబర్11( మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల సర్వేలను, ఇంటి, ఆస్తి పన్నులను వసూలు చేసే వార్డు అధికారులను ప్రభుత్వం వారి మాతృ సంస్థలకు బదిలీ చేయడంతో మున్సిపాలిటీలలో పరిపాలన కుంటుపడే పరిస్థితి నెలకొంది. గతంలో రెవెన్యూ శాఖలో ఉన్న వీఆర్ఏలను ప్రభుత్వం రద్దు చేయడంతో వారిని వివిధ శాఖల్లో సర్దుబాటు చేశారు. ఇందులో భాగంగా పలువురు వీఆర్ఏలను మున్సిపల్ శాఖ కు బదిలీ చేయగా వారు వార్డు అధికారులుగా మునిసిపాలిటీల్లో విధులు నిర్వర్తించారు. కాగా నూతన ప్రభుత్వం తిరిగి వీఆర్ఏల వ్యవస్థను రూపొందించడంతో గత ప్రభుత్వం వివిధ శాఖలకు సర్దుబాటు చేసిన అధికారులను తిరిగి మాతృ శాఖకు రావాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హుజూరాబాద్ మున్సిపాలిటీలో 20 మంది, జమ్మికుంట మున్సిపాలిటీలో 23 మంది మాతృ శాఖకు బదిలీ అవుతున్నారు. మున్సిపాలిటీలో తక్కువ మంది సిబ్బంది ఉండడంతో వార్డు అధికారులుగా వీఆర్ఏలను సర్దుబాటు చేయడంతో మున్సిపాలిటీలలో పనులు వేగవంతం గా జరిగాయి. ప్రభుత్వం నూతన పథకాలు ప్రవేశపెట్టినప్పుడు వాటి సర్వేలను వార్డు అధికారులు వేగంగా సర్వేలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదికల అందించేవారు. కాగా మాత్రు శాఖకు బదిలీ కావాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో హుజూరాబాద్ మున్సిపాలిటీ నుండి 20 మంది వార్డు అధికారులు వారి వారి మాతృ ప్రాంతాలకు వెళ్లడానికి మున్సిపాలిటీ నుండి విడుదల అయ్యారు. హుజూరాబాద్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా వార్డుకు ఒక వార్డ్ ఆఫీసర్ చొప్పున పనిచేసేవారు దీంతో పనులన్నీ వేగవంతంగా జరిగేవి. ప్రభుత్వ నిర్ణయంతో మాతృ శాఖకు 20 మంది వెళ్తుండడంతో మున్సిపాలిటీలో పని చేసే ఉద్యోగుల మీద అధిక భారం పడే అవకాశం ఉంది. ప్రస్తుతం హుజూరాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ శాఖకు చెందిన పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. 30 వార్డులలో ఒక్కొక్క వార్డుకు ఒక్కరు ఉండడం వల్ల సులభమైన పనులు ప్రస్తుతం మూడు వార్డులకు ఒక వార్డ్ ఆఫీసర్ చొప్పున కేటాయించాల్సి వస్తుంది. దీంతో వార్డు అధికారులుగా పని చేసే ఉద్యోగులకు పని భారం పెరగడం జరుగుతుంది. సర్వేలు రిపోర్టులు ఆస్తి ఇంటి పన్ను వసూలు కార్యక్రమాలు వీరు చేయాల్సి వస్తుండడంతో కొంత ఆలస్యం అయ్యే అవకాశం కనబడుతుంది. కాగా మున్సిపాలిటీలలో పని వేగవంతం కావాలంటే కొరతగా ఉన్న వార్డు అధికారుల స్థానంలో ఒప్పంద ప్రాతిపదికన కొంతమందిని నియమించుకునే అవకాశం ప్రభుత్వం ఇస్తే మున్సిపాలిటీలో పాలన గాడిలో పడే అవకాశం ఉంటుంది... లేకపోతే మున్సిపల్ వ్యవహారం అంతా చెత్త చెత్తగానే ఉండే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించి కాంట్రాక్టు పద్ధతిలో కొంతమందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ తప్పనిసరి



**-ఎంపీడీవో రవి...**

**హసన్ పర్తి సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి):**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో భాగంగా కూలీలు తమ ఆధార్ కార్డులను తమ జాబ్ కార్డులతో కేవైసీ చేసుకుంటే అక్టోబర్ 1 నుంచి ఉపాధి పని కల్పించనున్నారాని ఎంపీడీవో చంద్రగిరి రవి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా హనుమకొండ కరీంనగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిందని గత సోమవారం నుంచి గ్రామాల్లో కూలీల కేవైసీ నమోదు ప్రక్రియను అధికారులు ప్రారంభించారని,మండల కేంద్రం లో మొత్తం నమోదైన ఉపాధి కూలీలు 7070 మంది ఉండగా యాక్టివ్ కూలీలకు 2004 ఈ కేవైసీ చేశారు. జాబ్ కార్డులు కలిగిన కూలీలందరూ తమ ఆధార్ జాబ్ కార్డ్ వివరాలు తో గ్రామపంచాయతీ వద్ద ఉపాధి హామీ అధికారుల వద్దకు వచ్చి కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ చేయించుకొని వారికి పని కల్పించే అవకాశం లేదని. కేవైసీ నమోదు ప్రక్రియకోసం జీఏ మొబైల్ మానిటరింగ్ సిస్టం అనే యాప్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, కూలీలకు సంబంధించిన వివరాలు అధికారులు అందులో నమోదు చేస్తున్నారు,ఈ విధానంలో పారదర్శకత పెరిగే అవకాశం ఉంది, దీంతో పాటు ఒక జాబ్ కార్డు పై మరొకరు పనిచేసే అవకాశం లేదని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మి, ఈజీయే సిబ్బంది కూలీలు తదిదారులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో బస్ స్టాండ్ నిర్మాణం



**-రైల్వే బైపాస్ లైన్ లకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి..**
**-వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య..**

**వరంగల్ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి):** హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతిని.పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన కీలక సమీక్షా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పైన జరిగిన సమీక్ష సమావేశంలో భాగంగా వరంగల్ కు సంబంధించి రైల్వే సమస్యలపై ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించారు. ప్రధానంగా కాజీపేట రైల్వే స్టేషన్ ముందు బస్టాండ్ నిర్మాణం చేపట్టాలన్నారు. రైల్వేకు సంబంధించిన స్థలం బస్టాండ్ నిర్మాణానికి కేటాయిస్తే. దానికి బదులుగా మరో చోట రైల్వేకు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఎంపీ తెలియజేశారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందిస్తూ మరో ప్రాంతంలో స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ప్రజలు, రైల్వే ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మల్టీ మోడల్ బస్టాండ్ నిర్మాణానికి సహకరించాలని ఎంపీ కోరారు. రైల్వే శాఖ మంత్రి దీనికి సంబంధించి ఆదేశాలను కూడా సంబంధిత జోనల్ అధికారులకు అందజేస్తామని వెల్లడించారు.అలాగే భూపాలపల్లికి కొత్త రైల్వే స్టేషన్,రైల్వే లైన్‌ను మంజూరు పై ఎంపీ ప్రస్తావించారు.భూపాలపల్లి సింగరేణి కాలరీస్,టీజీ జెన్కో నుండి బొగ్గును రవాణా చేయడానికి ట్రక్కులపై ఆధారపడుతుందన్నారు.రైల్వే లైన్ మంజూరు అయితే రోడ్డు ప్రమాదాలు,కాలుష్యం, సరుకు రవాణా ఖర్చులను తగ్గిస్తుందని, ప్రయాణీకుల ప్రయాణంతో పాటు ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుందని తెలిపారు.అదేవిధంగా కాజీపేటను రైల్వే డివిజన్ చేస్తే రాష్ట్రంలోని రెండో అతిపెద్ద నగరం వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ ప్రాజెక్టులు ప్రయాణం,వాణిజ్యా రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.ఉద్యోగ కల్పన, వ్యాపార వృద్ధి,వరంగల్ కీలకమైన కనెక్టివిటీ హబ్‌గా ఉంటుందని స్పష్టం చేశారు.కాజీపేట డివిజన్ ఏర్పాటుతో రైల్వేకు అత్యధిక రెవెన్యూ అందించబడుతుందని పేర్కొన్నారు.ఈ మేరకు నూతన బైపాస్ లైన్ ల విషయాన్నీ కూడా ఎంపీ ప్రస్తావించారు.నష్కల్ నుండి వరంగల్ నగరానికి రెండు రైల్వే బైపాస్ లైన్లు,ఒకటి నష్కల్ నుండి చింతపల్లి వరకు మరియు నష్కల్ నుండి హసన్ పర్తి వరకు రైల్వే డిపార్ట్మెంట్ ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు.ఓఆర్ ఆర్ నిర్మాణం కారణంగా ఇప్పటికే రైతులు నష్టపోయారని అన్నారు. మరోసారి ఈ రైల్వే లైన్ల కారణంగా రైతులు మరిన్ని భూముల కోల్పోయి వ్యవసాయ రంగం చిన్న భిన్నం కానుందన్నారు.ట్రయాంగిల్ రైల్వే విధానంతో వరంగల్ నగర అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు.అక్కడి రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అలైన్మెంట్ మార్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వివరించారు.ఇప్పటికే పలుమార్లు ఈ సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర మంత్రులను అధికారులను కలిసిన ఎంపీ డా.కడియం కావ్య మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని రైల్వే మంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తానని వెల్లడించారు.ఈ సమీక్ష సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ట్రాన్స్ పోర్ట్ అండ్ బిల్డింగ్స్ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్,సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు,ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా,దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో పాటు పలు విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసిన ఎమ్మెల్యే "కాలే యాదయ్య"



**-"ఎంఈఓ "ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఏడుగురు ఉపాధ్యాయులు...**

**మొయినాబాద్ సెప్టెంబర్ 11:మన వార్త ప్రతినిధి**

మొయినాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈఓ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండలానికి సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులకు ముఖ్యఅతిథిగా పాల్గొని అవార్డులు అందజేసి సన్మానించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు అని ఒక విద్యార్థి ప్రయోజకుడు కావాలంటే ఆ విద్యార్థిని తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందన్నారు. విద్య చెప్పడం మాత్రమే కాదు ఒక విద్యార్థిని మంచి పౌరుడిగా తీర్చిదిద్దాలన్న అది ఉపాధ్యాయులకే సాధ్యమని,తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమానికి విద్యార్థుల భవిష్యత్తుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ మల్లయ్య, ఎంపీడీవో సంధ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్, గడ్డం వెంకట్ రెడ్డి అశోక్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,ఫిషర్మెన్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ మహేందర్ ముదిరాజ్,చారీ,మరియు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ డైట్‌లో ఉంటే..



**-ఆ సమస్యలకి ఇక ఫుల్ స్టాప్ పెట్టునట్టే..**

మీరు డ్రాగన్ ఫ్రూట్ చూసే ఉంటారు. ప్రస్తుతం ఇది అన్ని చోట్ల ఎక్కువగా దొరుకుతుంది. ఇది చాల టేస్టీగా కూడా ఉంటుంది. జీవితంలో ఒక్కసారైనా దీని రుచి చూడాలి. డ్రాగన్ ఫ్రూట్ పోషకాలతో కూడిన ఉష్ణమండల పండు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. డ్రాగన్ ఫ్రూట్ విటమిన్లు సి, బి2లకు మంచి మూలం. అలాగే పొటాషియం, మెగ్నీషియం, ఇనుము వంటి ఖనిజాలు కూడా ఇందులో ఉన్నాయి. ఇవి అనారోగ్య సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుందని అంటున్నారు నిపుణులు అంటున్నారు. అందుకే డ్రాగన్ ఫ్రూట్?ను మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా ముఖ్యం. డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ ఆమ్లాలు వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి కణాల నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. దీంతో మీ ఆరోగ్యంగా ఉండటంలో ఎంతగానే ఉపయోగ పడుతుంది. ఇది రోజు తినడం మంచిది. డ్రాగన్ ఫ్రూట్‌లోని ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు వాపును తగ్గించడం, రక్త లిపిడ్ ప్రొఫైల్‌లను మెరుగుపరచడం ద్వారా గుండె ఆరోగ్యానికి సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు డ్రాగన్ ఫ్రూట్ రక్తంలో చక్కెర నియంత్రణపై ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుందని సూచిస్తున్నాయి. డ్రాగన్ ఫ్రూట్ డైటరీ ఫైబర్ యొక్క మంచి మూలం. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో, మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగిన సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి వాపును తగ్గించడంలో, ఆర్థరైటిస్ వంటి పరిస్థితులతో సంబంధం ఉన్న లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. డ్రాగన్ ఫ్రూట్‌లోని విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక పనితీరును సమర్థించడంలో సహాయపడతాయి. జలుబు వంటి అనారోగ్యాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మాన్ని దెబ్బతినకుండా కాపాడటానికి, వృద్ధాప్యాన్ని దూరం చేసి ఆరోగ్యకరమైన చర్మనన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి.

## భోజనం తర్వాత ఒక్కటి ఇలా నోట్లో వేసుకుంటే చాలు



సుగంధ ద్రవ్యాల రాణి అని పిలువబడే యాలకులు పరిమాణంలో చిన్నవిగా ఉన్నప్పటికీ అపారమైన సువాసనను కలిగి ఉంటాయి. అందుకే ఈ చిన్న ఆకుపచ్చ యాలక్కాయ ప్రతి ఇంటి వంటగదిలో తప్పనిసరిగా ఉంటాయి. అంతేకాదు... ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియ, గుండె ఆరోగ్యం, శ్వాసను తాజాగా ఉంచడం, వాపు తగ్గించడం, బరువు నిర్వహణలోనూ యాలకులు అద్భుతమైన మేలు చేస్తాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. జీర్ణక్రియను సులభతరం చేస్తుంది: యాలకులు జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఇది పేగు తిమ్మిరిని తగ్గించడం ద్వారా ఉబ్బరం, గ్యాస్ట్రిటిస్, గుండెల్లో మంట, సాధారణ జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత యాలకులను నమలడం సాంప్రదాయ వైద్యంలో ఒక సాధారణ పద్ధతి. ఇలా చేయడం వల్ల కడుపు ప్రశాంతంగా ఉంటుంది. జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. శ్వాసను తాజాగా, నోటిని ఆరోగ్యంగా ఉంచుతుంది: భోజనం తర్వాత యాలకులు నమలడం వల్ల శ్వాస తాజాగా ఉంటుంది. యాలకులలో ఉండే యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు నోటి బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడతాయి. యాలకులలో ఉండే నూనెలు చిగుళ్ల వ్యాధి, కావిటీస్‌తో సంబంధం ఉన్న బ్యాక్టీరియాను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కోసం, భోజనం తర్వాత ఒక యాలక్కాయ నోటిలో వేసుకుని నమలండి. గుండె ఆరోగ్యం: గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. యాలకులు మూత్రవిసర్జన ప్రభావాలను కలిగి ఉన్న యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండూ రక్తపోటును తగ్గించడంలో దోహదం చేస్తాయి. ఇది గుండె ఆరోగ్యం,జీవక్రియకు కూడా ముఖ్యమైనది. దీని కోసం, మీరు కాఫీ లేదా ఓట్ మీల్‌లో యాలకులను వేసుకోవచ్చు. శక్తివంతమైన శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ ప్రభావాలు: యాలకులలో ఫినాల్స్, ఫ్లేవనాయిడ్లు, ఇతర జీవశాస్త్రపరంగా చురుకైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి వాపును తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కుంటాయి. ఇది కాలేయాన్ని రక్షించడంలో కూడా సహాయపడుతుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా చర్మ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. దాని శోథ నిరోధక శక్తిని పెంచడానికి మీరు సూప్‌లు, స్టూలు లేదా సలాడ్‌లలో యాలకుల పొడిని వేసుకోవచ్చు. బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీవక్రియను పెంచుతుంది: ఇటీవలి అధ్యయనాల ద్వారా యాలకులు కొవ్వు జీవక్రియను ప్రేరేపించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, ఆకలిని తగ్గించడం ద్వారా బరువు నిర్వహణలో సహాయపడతాయని సూచిస్తున్నాయి.

# మంచి ఛాన్స్ మిస్సవుతున్న పవన్



'బాహుబలి' తర్వాత పాన్ ఇండియా స్థాయిలో వెలిగిపోవాలని ప్రతి స్టార్ హీరో ఆశపడ్డవాడే. కానీ అందరికీ కాలం కలిసి రాలేదు. పాన్ ఇండియా లేబుల్ వేసుకుని వచ్చిన చాలా సినిమాలు దారుణమైన ఫలితాలు అందుకున్నాయి. కొన్ని చిత్రాలకూ దేశవ్యాప్తంగా అనూహ్యమైన ఆదరణ దక్కి హీరోలకు ఊహించని ఫాలోయింగ్ వచ్చింది. రాజకీయాల్లోకి వెళ్లాక సినిమాల మీద ఫోకస్ తగ్గించినప్పటికీ ఆయన కొన్ని పాన్ ఇండియా ప్రయత్నాలు చేశారు. సర్దార్ గబ్బర్ సింగ్, హరిహర వీరమల్లు చిత్రాలతో తెలుగేతర భాషల వాళ్లనూ ఆకట్టుకోవాలని చూశారు. కానీ ఆ సినిమాల్లో కంటెంట్ బలంగా లేకపోవడంతో పాన్ ఇండియా రిలీజ్ నామమాత్రం అయింది. తెలుగు రాష్ట్రాల్లోనూ సరిగా ఆడని ఈ చిత్రాలు.. మిగతా చోట్ల ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాయి. ఐతే పవన్ పాన్ ఇండియా లాంచింగ్‌కు సరైన సినిమా చేతిలో ఉన్నప్పటికీ.. ఇప్పుడు ఆ దిశగా ప్లానింగ్ సరిగా లేకపోవడం అభిమానులను నిరుత్సాహానికి గురి చేస్తోంది. ఓజీ.. పవన్ కెరీర్లోనే అత్యధిక హైప్‌తో వస్తున్న సినిమా. ఈ సినిమా కోసం అభిమానులు ఊగిపోతున్నారు. యుఎస్‌లో ఈ సినిమాకు రెండు వారాల ముందే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేశారు. ఆల్రెడీ ఈ చిత్రం మిలియన్ మార్కును దాటేసింది. కల్కి, పుష్ప లాంటి చిత్రాల కంటే వేగంగా ఆ మార్కును అందుకుందీ చిత్రం. తెలుగు రాష్ట్రాల్లో బుకింగ్స్ ఓపెన్ చేసినా రచ్చ మామూలుగా ఉండదని అర్థమవుతోంది. ఈ సినిమా ప్రోమోలు చూసి ఇతర భాషల వాళ్లు కూడా ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. కానీ 'ఓజీ' పాన్ ఇండియా రిలీజ్ విషయంలో మేకర్స్ అంత సీరియస్‌గా ఉన్నట్లు లేరు. ఇతర భాషల్లో అసలు ప్రమోషన్ అన్నదే లేదు. హిందీలో చాలా లిమిటెడ్ రిలీజ్ ఉండబోతోంది సినిమాకు. ఓటీటీ విండో 8 వారాల్లోపు ఉండడంతో నార్త్ మల్టీప్లెక్సులు ఈ సినిమాను ప్రదర్శించబోవు. లేక లేక పవన్ నుంచి అభిమానులు ఆశించే బలమైన కంటెంట్ ఉన్న, హీరోయిక్ మూవీ వస్తుంటే.. దీన్ని ఇతర భాషల్లో సరిగా రిలీజ్ చేయకపోవడం, ప్రమోట్ చేయకపోవడం పట్ల అభిమానుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అసలు తెలుగులో కూడా ఈ సినిమాను సరిగా ప్రమోట్ చేయట్లేదు. దీనికి ఉన్న హైప్ దృష్ట్యా తెలుగులో పబ్లిసిటీ లేకపోయినా పర్వాలేదు. కానీ ఇలాంటి సినిమాకు పాన్ ఇండియా రిలీజ్, ప్రమోషన్ ప్లానింగ్ లేకపోవడం చూస్తే మంచి ఛాన్స్ మిస్సవుతున్నట్లే కనిపిస్తోంది.

# పాకిస్తాన్ తో మ్యాచ్...






**టికెట్లు కొనే నాథుడే లేడా!**

ఆసియా కప్ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో... టీమిండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ ను వీక్షించేందుకు అభిమానులు పెద్దగా ఆసక్తి చూపించేలా కనిపించడం లేదు. ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ అంటే... ఒక ఊపు ఉంటుంది. ఒక్క టికెట్ మిగలకుండా అన్ని హాట్ కేకుల్లాగా అమ్ముడు అవుతాయి. కానీ ఆసియా కప్ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ రెండు జట్ల మధ్య సెప్టెంబర్ 14వ తేదీన మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. అయినప్పటికీ సగం టికెట్లు మాత్రమే విక్రయించబడ్డాయట. ఇంకా సగం టికెట్లు సేల్ కాలేదని నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆ మూడు రోజుల్లో ఎన్ని మరికొన్ని సేల్ అయ్యే ఛాన్సులు ఉన్నాయి. అటు టీవీల్లో చూసే అభిమానులు కూడా... తగ్గే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. దీనికి కారణం రోహిత్ శర్మ అలాగే విరాట్ కోహ్లీ జట్టులో ఉండకపోవడమే అని అంటున్నారు. జూనియర్ టీమ్ ఇండియా రంగంలోకి దిగుతున్న నేపథ్యంలో ఈ పరిస్థితి నెలపొందని చెబుతున్నారు. అయితే మరికొంతమంది మాత్రం ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య... యుద్ధ వాతావరణం జరిగిన నేపథ్యంలో... ఈ ఆదివారం జరిగే మ్యాచ్ ను చూడకూడదని నిర్ణయం తీసుకున్నారని స్పష్టం చేస్తున్నారు.


# అందరూ నన్ను సూపర్ హీరో

## అని పిలుస్తుంటే గర్వంగా ఉంది..



మలయాళ యంగ్ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ఇటీవల 'లోకా చాప్టర్-1 చంద్ర' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది.మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ మూవీ విమర్శలు అనుకున్నప్పటికీ భారీ కలెక్షన్లు రాబడుతూ బాక్సాఫీసును షేక్ చేస్తోంది. ఈ క్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కళ్యాణి ప్రియదర్శన్ ఎమోషనల్ కామెంట్స్ చేసింది. "అందరు నన్ను ఫిమేల్ సూపర్ హీరో అని పిలుస్తుంటే చాలా సంతోషంగా అనిపిస్తుంది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నా. నాకు చాలా గర్వంగా ఉంది. 'లోకా చాప్టర్-1' విజయం సాధించడానికి మా టీమ్ అంతా చాలా కష్టపడ్డాం. నేను ఈ సినిమాకు సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని అనుకున్నాను. ఈ సినిమా మొత్తాన్ని నా భుజాలపై వేసుకొని మోసానంటూ అందరూ అభినందిస్తున్నారు. కానీ మా టీమ్ అంతా ఆడ, మగ తేడా లేకుండా కష్టపడ్డారు. 'లోక చాప్టర్-1' మొదటి ఫిమేల్ సూపర్ హీరో సినిమా కావడం వల్ల ఎంతోమంది స్ఫూర్తి పొందుతున్నారు. హీరోయిన్స్ కూడా ఎలాంటి పాత్రలోనైనా నటించగలరని నమ్ముతున్నారు" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# గెలిచే మ్యాచ్‌ను చేజేతులా కోల్పోయిన సింధు



**-తొలి రౌండ్‌లోనే ఇంటికి..**

భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు హాంకాంగ్ ఓపెన్ టోర్నీలో తొలి రౌండ్‌లోనే ఇంటిదారిపట్టింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో సింధు 21-15, 16-21, 19-21 తేడాతో డైన్మార్క్‌కు చెందిన లైన్ క్రిస్టోఫర్సన్ చేతిలో పరాజయం పాలైంది. అలవోకగా గెలిచే మ్యాచ్‌ను సింధు చేజేతులా కోల్పోయింది. తొలి గేములో నెగ్గి మ్యాచ్‌ను బాగానే ఆరంభించింది. రెండో గేములో కూడా అదే జోరును కొనసాగించిన సింధు చాలా సేపు ఆధిక్యంలో నిలిచింది. కానీ, అనూహ్యంగా పట్టు కోల్పోయింది. ఆమె తప్పిదాలను సద్వినియోగం చేసుకున్న క్రిస్టోఫర్సన్ ఒక్కో పాయింట్ సాధిస్తూ 13-13తో స్కోరును సమం చేయడమే కాకుండా రెండో గేము గెలిచింది. మూడో గేములో సింధు తీవ్రంగా పోరాడింది. ఒక దశలో 18-16తో లీడ్‌లోకి వెళ్లినా మరోసారి అవకాశాన్ని చేజార్చుకుంది. పలు తప్పిదాలు చేయడంతో సింధు విజయం ముగింట బోల్తా పడాల్సి వచ్చింది. ఇటీవల వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సింధు క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయిన విషయం తెలిసిందే. పురుష సింగిల్స్ ప్లేయర్లు లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ టోర్నీలో శుభారంభం చేశారు. తొలి రౌండ్‌లో ప్రణయ్ 21-17, 21-14 తేడాతో చైనా ప్లేయర్ లు గువాంగ్ జును చిత్తు చేశాడు. కేవలం 44 నిమిషాల్లోనే మ్యాచ్‌ను సొంతం చేసుకుని రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. ఇక, లక్ష్యసేన్ తొలి రౌండ్ దాటడానికి శ్రమించాల్సి వచ్చింది. చైనీస్ తైపీకి చెందిన వాంగ్ ట్జు వెయ్‌పై 20-22, 21-16, 15-21 తేడాతో పోరాడి గెలిచాడు. యువ క్రీడాకారులు ఆయుశ్ శెట్టి, కిరణ్ జార్జ్ కూడా రెండో రౌండ్‌లో అడుగుపెట్టారు. తొలి రౌండ్‌లో ఆయుశ్ 15-21, 21-19, 21-13 తేడాతో చైనీస్ తైపీ షట్లర్ సు లి యాంగ్‌పై, జార్జ్ 21-16, 21-11 తేడాతో సింగపూర్ ఆటగాడు జియా హెంగ్ జాసన్‌పై విజయం సాధించారు.

# అగ్రస్థానంలోనే అభిషేక్




అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా టి20 ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు సత్తా చాటారు. టి20 బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ తన అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. హైదరాబాద్‌కే చెందిన మరో బ్యాటర్ తిలక్ వర్మ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అభిషేక్ శర్మ(829పాయింట్లు) టాప్‌లో కొనసాగుతుండగా.. తిలక్ వర్మ(804) ఆ తర్వాత స్థానంలో నిలిచాడు. సూర్యకుమార్ యాదవ్(739) 6వ స్థానంలో నిలిచాడు. దీంతో టాప్-10లో భారత్‌కు చెందిన ముగ్గురు బ్యాటర్లు చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్(791), బట్లర్(772)తో పాటు ఆస్ట్రేలియాకు హెడ్ 739పాయింట్లతో టాప్-5లో ఉన్నారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఎడమ చేతివాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్ టాప్-10లోకి దూసుకొచ్చాడు. ఒక ర్యాంక్ మెరుగుపరచుకున్న ఈ పంజాబీ స్పీడ్‌స్టర్ పదో స్థానం నిలిచాడు. ఐసిసి తాజాగా ప్రకటించిన టి20 బౌలర్ల ర్యాంకిగ్స్‌లో అర్ష్‌దీప్‌తో కలిపి ముగ్గురు భారత క్రికెటర్లు ఉన్నారు. మిస్టరీ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి నాలుగు, రవి బిష్ణోయ్ ఆరో స్థానంలో కొనసాగుతున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com